నేడు ఐరాలలో 'జగనన్నకు చెబుదాం'

చిత్తూరుఅర్బన్: ప్రజాసమస్యల పరిష్కారానికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈనెల 8న ఐరాల మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని తెలిపారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

30న మొదటి హెల్త్‌క్యాంప్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి సకాలంలో చికిత్సలు అందేలా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అక్టోబర్ ఒకటి నుంచి ప్రారంభించనున్నదని, అందుకు తగిన సన్నాహక ఏర్పాట్లు వెంటనే పూర్తిచేయాలని ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం ఇంచార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖాధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించేందుకు సంబంధిత మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహశీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఏపీఎంలు, ఏపీవోలు, ఎంఈఓలు, ఈవోపీఆర్డీలతో బందాలుగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమం విజయవంతంగా పరిశీలించేందుకు వైద్యఆరోగ్యశాఖ అధికారులతో పాటు జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్‌డిఏ, ఐసిడిఎస్ వంటి అధికారులు సభ్యులుగా ఉండేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 8న ఎంపీడీఓల ద్వారా అవగాహన కార్యక్రమం, 12న శిక్షణా కార్యక్రమం, 15 నుంచి వాలంటీర్ల ద్వారా అవగాహన కార్యక్రమం, 16 నుండి ఏ ఇంటింటికీ ఏఎన్ఎంల పరిశీలన, 20 నుంచి ఆరోగ్యశ్రీకి సంబంధించి బ్రోచర్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి 30న జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి హెల్త్‌క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల అమలుకు వ్యాధిగ్రస్తులు గహాల వద్ద అందుబాటులో ఉండేలా, ఏ వ్యాధికి సంబంధించి అధిక సంఖ్యలో వ్యాధిగ్రస్తులు ఉన్నారో వివరాలు తెలుసుకుని ఆ వ్యాధికి సంబంధించిన ప్రత్యేక వైద్యులు ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో సచివాలయాల వారీగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంపీడీఓలు, తహశీల్దారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా చికిత్స అందిస్తున్న వ్యాధులు, చికిత్స అందించే ప్రదేశాల గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. క్యాంపు నిర్వహణకు అవసరమైన షామియానా, శిబిరాలకు వచ్చే వారికి వీల్ చైర్స్ వంటి మౌలిక వసతులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహణకు పాఠశాలలను ఎంపిక చేసుకోవాలని, పట్టణ ప్రాంతాలలో అర్బన్ హెల్త్ సెంటర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక వైద్యశిబిరాలలో వివిధ వ్యాధులకు సంబంధించి పరీక్షలతో పాటు మందులు కూడా సరఫరా చేయడం జరుగుతుందని, నిపుణులు సూచనలతో తరువాతి స్థాయి ఆసుపత్రికి పంపి వారికి చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని క్షేత్రస్థాయిలో ఎవరికి ఆరోగ్యపరంగా సమస్యలను పరిష్కరించేందుకు సంబంధత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు నగరపాలక కమిషనర్ అరుణ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రభావతి, డిఆర్‌డిఏ పిడి తులసి, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి వెంకట ప్రసాద్, డిసిహెచ్ఎస్ డాక్టర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మి, డీఈవో విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకట రమణారెడ్డి, డిఎస్‌డిఓ బాలాజీ, పాఠశాలల వైద్యాధికారి డాక్టర్ సుదర్శన్, డిఎల్‌డిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్

ఎందుకంత చిన్నచూపు..?

- సమీప మండలాలను తిరుపతి జిల్లాలో ఎందుకు చేర్చలేదు..
- రొంపిచెర్ల, పులిచెర్ల ప్రతిపాదనలతో మళ్లీ తెరపైకి..
- వెదురుకుప్పం, కార్వేటినగరం ప్రజలకు ఇబ్బందులు తప్పవా...?

ప్రజాశక్తి- వెదురుకుప్పం:

తిరుపతి జిల్లాలకు అతి సమీపంలో వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలు ఉన్నాయి. ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే బస్సు ఎక్కితే ప్రజల ప్రయాణం ఒక గంట లోపే. అదే ద్విచక్రవాహం లేక కారులో అయితే 40 నిమిషాలే.. అదే చిత్తూరు అయితే రెండు గంటల పైనే.. కానీ రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలు తిరుపతికి సుమారుగా 55 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. తాజాగా వీటిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగమేఘాలపై జీవో తెచ్చి తిరుపతి జిల్లాలో చేర్చాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఈపరిణామాలతో మరలా వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలు తిరుపతి జిల్లాలో చేర్చాలని స్థానికులు నాయకులు ప్రభుత్వ తీరును నిరశిస్తూ ధర్నాలకు దిగారు.

తిరుపతికి అతిసమీపంలో ఉన్న వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలకు అన్యాయం జరుగుతుందన్న విషయం తెలిసి స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వెదురుకుప్పం, కార్వేటినగరం, పెనుమూరు, గంగాధర నెల్లూరు, ఎస్ఆర్.పురం, పాలసముద్రం మండలాలు ఉన్నాయి. అంతేకాకుండా కార్వేటినగరం మండలం డిప్యూటీ సీఎంకి సొంత మండలం కార్వేటినగరమూ... ఇక తనకు రాజకీయ ఎదుగుదలకు వెదురుకుప్పం మండలమే కారణమని, ఎప్పటికీ ఆ మండల ఓటర్ల రుణం తీర్చుకోలేనని అనేక సందర్భాలలో సభలో నారాయణస్వామి స్వయంగా చెప్పారు. కానీ ప్రభుత్వం జిల్లాలను పునర్విభజన చేసినప్పుడు వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలకు అన్యాయం జరిగిందని, డిప్యూటీ సీఎం సరిగా స్పందించలేదనేది స్థానికుల వాదన.

అన్ని ఇబ్బందులే...

వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలు తిరుపతి జిల్లాకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో అతి సమీపంగా ఉన్నాయి. స్థానిక రైతులు వారు పండించిన పంటలను అతి తక్కువ ఖర్చుతో మార్కెట్‌కు తరలించే లాభాలను గడించవచ్చు. అయితే ఈ మండలాలు చిత్తూరు జిల్లాలో ఉండటం వలన తిరుపతి రైతు మార్కెట్‌లోని ఎస్టేట్ అధికారి వారి రాన్వికుండా.. మీరు నాన్‌లోకల్, చిత్తూరుకు తీసుకెళ్లి అమ్ముకోండి అంటూ రైతులను అడ్డుకోవడంతో వారు పలు సందర్భాల్లో ధర్నా చేసిన ఘటనలూ లేకపోలేదు..

రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేయాలని ప్రజలు డిమాండ్ చేసింది.. కోరింది.. లేదు కానీ మంత్రి పెద్దిరెడ్డి చొరవ తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఆ మండలాలను తిరుపతి జిల్లాలో కలిపే ప్రయత్నాలు చేస్తున్నారు.

డిప్యూటీ సిఎం చొరవ ఏదీ...

అయితే తిరుపతి జిల్లాకు అతి సమీపంలోని వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఎందుకు తిరుపతి జిల్లాలో చేర్చడంలో సరైన చొరవ తీసుకోలేదని, సఫలీకృతం కాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకు.. ఎవరి స్వార్థం కోసం ఈ మండల ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు..

మంత్రి పదవి లేకపోయినా..

ఇది ఇలా ఉండగా పుత్తూరు, వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేసేటప్పుడు ఆర్‌కె.రోజాకు మంత్రి పదవి కూడా లేదు. కానీ ప్రజల సౌకర్యార్థం వారికి మేలు చేయడం కోసం ఈ రెండు మండలాలను తిరుపతిలో చేర్చడానికి ఆమె చొరవ తీసుకున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఆలోచించి ప్రజలను ఇబ్బందులకు పెట్టకుండా కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మూడో రోజుకు చేరిన జనసేన నిరాహార దీక్ష

గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండల కేంద్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొన్న యుగంధర్ 5వ తేదీ మంగళవారం నిరాహార దీక్షను చేపట్టారు. గురువారం మూడో రోజూ దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతికి అతి సమీపంలో ఉన్న వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ రెండు మండలాలు తుడా పరిధిలోనే ఉన్నాయని తెలిపారు. అయితే ఈ రెండు మండలాలు చిత్తూరు జిల్లాలో కలిపారని, చిత్తూరుకు వెళ్లాలంటే ఖర్చుతో పాటు సమయంలో రెండు గంటలు పడుతుందని, తిరుపతి కేవలం 40 నిమిషాల్లోనే వెళ్లవచ్చు అని రైతులకు, ప్రజలకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. కనుక ఇకనైనా ప్రజాప్రతినిధులు నియోజవర్గ ప్రజల సౌకర్యార్థం ఈరెండు మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరారు.

విలీన చేయాల్సిందే..

జనసేన రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి

మండల కేంద్రంలో జనసేన ఆమరణ దీక్షకు వీర మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి సంఘీభావం తెలిపారు. అనంతరం యుగంధర్‌ను పూలమాలవేసి, దుశ్శాలతో సత్కరించారు. అలాగే నాయకులు భానుప్రకాష్, వెంకటేష్, టిడిపి నాయకులు నరసింహ యాదవ్, గంగయ్య, జయచంద్ర, బిజెపి నాయకులు యుగంధర్‌రెడ్డి, మహేష్ రెడ్డి, జితేంద్రరెడ్డి దీక్షకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షులు పురుషోత్తం, బూత్ కన్వీనర్ యతీశ్వర్‌రెడ్డి, సతీష్, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

యుగంధర్‌కు మద్దతు తెలుపుతున్న జనసేన వీరమహిళలు

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

బ్యానర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఇంటెన్సి ఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమంపై వైద్యఆరోగ్యశాఖ సిబ్బందితో ఇంచార్జ్ కలెక్టర్ సమీక్షించారు. ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను, గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించడమే జాతీయ ఆరోగ్య మిషన్ ఇంద్రధనస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. ఆగస్టు 7 నుంచి 12వ తేదీ వరకు మొదటివిడత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈనెల 11 నుంచి 16 వరకు రెండో విడత, అక్టోబర్ 9 నుంచి 14 వరకు మూడో విడత కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం మిషన్ ఇంద్రధనస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, డిఎంహెచ్వో డాక్టర్ ఓ ప్రభావతీదేవి, డిసిహెచ్ఎస్ నాయక్, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవిరాజు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అరుణ, డిపిఎంయు డాక్టర్ హర్షవర్ధన్, ఆర్‌బిఎస్‌కే అధికారి డాక్టర్ సుదర్శన్, ఐసిడిఎస్ పిడి శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.

'ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపండి'

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఓ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోందని ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలుపవచ్చునని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. గురువారం ఓటర్ల జాబితా గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓ మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి గతవారం రోజులుగా ఫారం 6, ఫారం, ఫారం8కి సంబంధించి దరఖాస్తులు అందాయని, వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరుగుతోందని వివరించారు. రాజకీయపార్టీల అభ్యర్ధన మేరకు ఎన్నికల కమిషన్ పరిశీలన చేయమని చెప్పిన జాబితాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులతో పాటు ఫిర్యాదులకు కూడా అవకాశం ఉందని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓతో పాటు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి రాజకీయపార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

టమాటా రైతులను ఆదుకోండి...

రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

ప్రజాశక్తి- పుంగనూరు: టమాటా ధరలు అమాంతంగా పడిపోయి నేడు 15 కేజీల బాక్స్ రూ.100లోపుగా అమ్ముడు అవుతున్నాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని ప్రభుత్వం సత్వరం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకష్ణ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ బస్సు యాత్ర సందర్భంగా పుంగనూరు మార్కెట్ యార్డ్‌ను పరిశీలించి రైతుల కష్టనష్టాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గతనెలలో టమోటా పంటల పూర్తిగా దెబ్బతిని ఉత్పత్తులు పడిపోయిన నేపథ్యంలో ధరలు అమాంతంగా పెరిగితే పలు పార్టీలు, మీడియా సైతం గొంతెత్తి ఆక్రోశం వెలిబుచ్చగా నేడు ధరలు పతనమైనప్పుడు రైతుల గోడు తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. సిఎం సత్వరం జోక్యం చేసుకుని ధరల స్థిరీకరణనిధి నుండి నిధులు కేటాయించి ఆదుకోవాలని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల అమ్మకంపై ఉక్కుపాదం

ఎస్‌సిబి అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

గంజాయి, నాటు సారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశించారు. గంజాయి, ఇతర ఎన్‌డిపిఎస్, నాటుసారా, అక్రమమద్యం, అక్రమ ఇసుక తదితర అంశాలపై గురువారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో గల కాన్ఫరెన్స్ హాల్‌లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా కషి చేయాలన్నారు. అలాగే నిఘా వ్యవస్థను బలోపేతం చేసి గంజాయి, నాటుసారా తయారీ, అక్రమమద్యం రవాణాను అరికట్టాలన్నారు. సెబ్ పోలీస్‌స్టేషన్లలో పెండింగు కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేయాలన్నారు. కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేసి ముద్దాయిలకు శిక్ష పడేలా చేయాలని, డ్రగ్‌పెడ్లర్స్‌కు లింకై ఉన్న నిందితులను, మాదకద్రవ్యాలని సేవించే వారిని గుర్తించి తగుచర్యలు తీసుకోవాలని, పాత ముద్దాయిలను బైండోవర్ చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి తదితర డ్రగ్స్ వంటి వ్యవస్థీకత నేరవ్యవస్థల మూలాలను పట్టాలనీ, గంజాయి రవాణా చేసినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఎస్పీ, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మీ ప్రశంసాపత్రాలను అందజేసి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అడిషనల్ ఎస్‌ఈబీ ఇంచార్జ్ ఆఫీసర్ నాగమద్దయ్య, ఎస్‌ఈబీ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

3వ విడత రీసర్వే కార్యక్రమం వేగవంతం

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్

రీసర్వేపై అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరు లోపు 105 గ్రామాలలో రీసర్వే నిర్వహించి సర్వేరాళ్లు నాటే ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని ఈకార్యక్రమాన్ని వేగవంతం చేస్తామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం ఉదయం సిసిఎల్‌ఎ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ జి.సాయి ప్రసాద్, కమీషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్ సిద్ధార్థ జైన్, కార్యదర్శి బాబు అహ్మద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఈనెలాఖరు లోపు రీసర్వే నిర్వహించి 51,413 సర్వేరాళ్ళ నాటే కార్యక్రమం పూర్తిచేసి భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూడో విడత రీసర్వే కార్యక్రమం 106 గ్రామాలలో జరుగుతోందని, ఇప్పటివరకు 370 ఓఆర్ఐ షీట్లు రావడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో 130 గ్రామాలలో రీసర్వే పూర్తిచేయడం జరిగిందని, ఇందులో 105 గ్రామాలకు సంబంధించి 1,19,632 సర్వే రాళ్ళు రావడం జరిగిందని, ఇందులో 68,632 సర్వే రాళ్ళను నాటడం పూర్తి అయిందని, మరో 51,413 రాళ్లను ఈనెలాఖరు లోపల నాటడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 35,663 భూహక్కు పత్రాలు జిల్లాకు రాగా ఇందులో 22 వేల భూహక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 113 రోవర్లు పనిచేస్తున్నాయని, ఇందులో సర్వే రాళ్ల నాటడానికి 56 రోవర్లను ఉపయోగించడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో మూడవ దశ రీసర్వే రెండు గ్రామాలలో కోరిలేషన్ జరుగుతోందని, మిగతా గ్రామాల్లో త్వరలో ప్రారంభం కానుందని వివరించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలో సర్వే రాళ్ల నాటడం, భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో సాధించిన పురోగతి పైస్పెషల్ చీఫ్ సెక్రటరీ, కార్యదర్శులు ఇన్చార్జి కలెక్టర్‌ను అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డిఐ గణేష్, డిటి శివకుమార్‌లు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలి కోసం కలిసి నడుద్దాం..: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో స్వచ్ఛమైన గాలిని పెంచడం కోసం ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా నడుద్దామని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. 'ఇంటర్నేషనల్ డే ఫర్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూస్కైస్' కార్యక్రమంలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గాలిలో నాణ్యతను పెంచడానికి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ప్రధానంగా నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్లలో వనాలను పెంచడం, వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేయడం, వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటడం ద్వారా గాలిలో కాలుష్యాన్ని తగ్గించి, గాలి నాణ్యతను పెంచడం జరుగుతుందన్నారు. కాలుష్య నియంత్రణ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్, టైర్లు వంటి హానికరం మైన వాటిని మండించరాదన్నారు. కార్యక్రమంలో భాగంగా సిద్ధార్థ నగర్‌లో ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి నీరు పోశారు. మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్ రాజారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నరేంద్రబాబు, డీఈఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు, పీసీబీ అధికారులు, వార్డు కార్యదర్శులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య నివారణ ర్యాలీలో చిత్తూరు ఎమ్మెల్యే

పక్కాగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' : కమిషనర్

అధికారులతో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక ప్రజారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ, క్షేత్రస్థాయి సర్వే, క్యాంపుల నిర్వహణ అంశాలపై ఎంహెచ్వో, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అర్బన్, ఆరోగ్య కేంద్రాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. క్యాంప్ నిర్వహణ, చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఎంహెచ్వోను ఆదేశించారు. ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, అర్బన్ ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

జీతాలివ్వాలంటూ వీసీ ఛాంబర్ ముట్టడి

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలం ద్రావిడ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది జీతాలు ఇప్పించాలంటూ గురువారం ద్రావిడ విశ్వవిద్యాలయ విసి ఛాంబర్‌ను ముట్టడించారు. గత నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా కక్ష కట్టారంటూ నినాదాలు చేస్తూ తమ జీతాలను వెంటనే చెల్లించాలని శాంతియుతంగా నిరసన తెలిపారు. పెంచిన జీతాలు సరే.. తమకు నాలుగు నెలల నుంచి రావాల్సిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలని లేకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని వారు వాపోయారు. జీతాల కొరకు గత సంవత్సరం నుంచి ధర్నాలు, నిరసనలు చేస్తున్నా జీతాలు పొందలేదని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వింజం పంచాయతీ ఎస్ఎస్ కొండ జెడ్పీ హైస్కూల్‌ను గురువారం ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈఓ ఆంజనేయులు శెట్టి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా నాడు- నేడు పథకం ద్వారా ప్రభుత్వ స్కూల్స్, ప్రైవేటు స్కూల్స్‌కు దీటుగా అభివద్ధి చేశారని, పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా అందిస్తున్నారని తెలిపారు. భోజన పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే ఎంపీడీవో, ఎంఈఓలకి ఫిర్యాదు చేయాలని, తక్షణమే వారిపై తగుచర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎంఈఓ ఆంజనేయులుశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు రోజూ మెనూ ద్వారా సమగ్ర పౌష్టికాహారం అందిస్తున్నారని, పాఠశాల విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ తల్లిదండ్రుల ద్వారా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామక్క గోవిందన్, హెడ్మాస్టర్ అశోక్ బాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ టి.మురళి పాల్గొన్నారు.

ఈ నెల 11 నుంచి

67వ స్కూల్ గేమ్స్ ప్రారంభం

ప్రజాశక్తి- నగరి: ఈనెల 11వ తేదీ నుంచి 67వ స్కూల్‌గేమ్స్ నిర్వహిస్తున్నట్లు డీఈవో విజయేంద్రరావు, చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి.సురేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్‌గేమ్స్‌లో భాగంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, త్రోబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు మండల స్థాయి, సెప్టెంబరు 18వ తేదీ నుండి 26వతేదీ వరకు నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. ఈక్రీడలకు అకడమిక్ మానిటరింగ్ యాప్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఒక విద్యార్థి వివిధ క్రీడల్లో పాల్గొవచ్చన్నారు. అయితే ఒక విద్యాసంవత్సరంలో ఒక కేటగిరీలో మాత్రమే పాల్గొనాలన్నారు. 2010 జనవరి 1 తరువాత జన్మించిన విద్యార్థులు అండర్ 14 క్యాటగిరికి, 2007 జనవరి1 తర్వాత జన్మించిన విద్యార్థులు అండర్17 క్యాటగిరికి అర్హులన్నారు. మండల, నియోజకవర్గ స్థాయికి క్రీడాపోటీలకు క్రీడాకారులను సిద్ధం చేయవలసినదిగా పీడీలకు, పీఈటీలకు, ప్రధానోపాధ్యాయలకు సూచించడం జరిగిందన్నారు. సూచించిన తేదీల్లోపు జిల్లాలోని అన్ని మండల, నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు

ప్రజాశక్తి - కార్వేటినగరం: అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా గహాలు మంజూరు చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండలపరిధిలో సూరయ్యపాళ్యెం, ఎస్టీకాలనీని హౌసింగ్ అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతిఒక్కరుని గుర్తించి పక్కాగహాలు అందించాల్సిన బాధ్యత హౌసింగ్ అధికారులపై ఉందని ఏఈ యోగేంద్ర నాయుడుకు తెలిపారు. గత వారంలో డిప్యూటీ సీఎం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు గ్రామస్తులు తీసుకొచ్చిన సమస్యలపై సత్వరమే స్పందించిన మంత్రి సూరయ్యపాళ్యెం, ఎస్టీకాలనీలో అర్హులను గుర్తించి ఇళ్లపట్టాలు, పక్కాగహ నిర్మాణాలతో పాటు, ఎస్టీలు అనుభవంలో ఉంటున్న భూములకు పట్టాలు అందించాలని ఆదేశించినట్లు గుర్తుచేశారు. అదే విధంగా ఇళ్లపై వెళ్లుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని విద్యుత్ ఏఈ రియాజు తెలిపారు. అనంతరం ఎస్టీ కాలనీలో పర్యటించి పలు సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, సర్పంచ్లు ధనశేఖర్ వర్మ, శేఖర్‌రెడ్డి లోకనాథ నాయుడు, ధన్‌రాజ్, అర్జునయ్య పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అవార్డు గ్రహీతలను సన్మానించడం మనందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు ధనంజయరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు లీలావతికి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు రావడం పట్ల ఆమెను దుశాలలతో సత్కరించారు. అనంతరం లీలావతి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనజ, అహ్మద్ బాషా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు

ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సెప్టెంబర్ 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. మొదటిరోజు కార్యక్రమాన్ని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద 39వ వార్డులో శుక్రవారం సాయంత్రం ప్రారంబిస్తారని తెలిపారు. నిర్దేశించిన కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని కోరారు.

వీధి దీపాలు ఏర్పాటు..

ప్రజాశక్తి- సోమల: మేమేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామపరిధిలోని బాలప్పగారిపల్లి, తుడుంవారిపల్లి, సమాధి గుట్టపల్లి, తొప్పన్నగారిపల్లి గ్రామాలలో వీధి దీపాలను ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ బాష మసూద్ తెలిపారు. మాడిపోయిన బల్బులను తొలగించి కొత్త బల్బులను బిగించడం జరిగిందని తెలిపారు.

ఆరుగురు రైల్వే సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : మంగళవారం రాత్రి కడప రైల్వే స్టేషన్ లో పరిధిలో గూడ్స్ పట్టాలు తప్పిన ఘటనలో ఆరుగురిని సస్పెండ్ చేస్తూ గుంతకల్లు రైల్వే సీనియర్ డీఓఎం శ్రావణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 9న నంద్యాల డెమో రైలు పట్టాలు తప్పింది. నెల లోపలే రెండు సంఘటనలు జరగడంతో విధుల్లో నిర్లక్ష్యం కారణంగా ఆరుగురిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కడప స్టేషన్ మేనేజర్ డి. నరసింహా రెడ్డి, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి, స్టేషన్ సూపరింటెండెంట్ లాల్ బాబు సింగ్, సీనియర్ జీటీఎం ఖాసిం, పాయింట్స్ ఉమెన్ శాంతి, పాయింట్స్ మెన్ ప్రతాప్ ల ను సస్పెండ్ చేశారు. అనుమతి లేకుండా ఎవరూ కడప నుంచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

క్యాంపస్ : సెప్టెంబరు 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం వారు ఆత్మహత్య నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వ్యాసరచన, వకత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో వివిధ శాఖల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన డాక్టర్ బేబీ ప్రసన్న, డాక్టర్ మాధవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్.రజనీ, సైకాలజీ విభాగం అధినేత డాక్టర్ గాయత్రీ పాల్గొన్నారు.

శ్రీనివాస సేతుపై ప్రెస్ట్ రెస్సింగ్ పనులు పరిశీలన

తిరుపతి టౌన్ : శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా జరుగుతున్న ప్రెస్ట్ రెస్సింగ్ పనులను కమిషనర్ హరిత పరిశీలించారు. ఈనెల 15లోపు అన్ని పనులు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. 18న సిఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రేయింబవళ్లు పనిచేసి తుది దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజీ వున్నారు. అనంతరం చెన్నారెడ్డి కాలనీ నుంచి టిటిడి అటవీ శాఖ కార్యాలయం మీదుగా హరేరామ హరేకృష్ణ మార్గాన్ని కలుపుతూ ఏర్పాటు చేస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులను ఇంజినీరింగ్, టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు.

పుంగనూరు ఎవరి జాగీరూ కాదు..

అమాయకులపై కేసులు పెట్టడం మూర్ఖత్వం

ప్రభుత్వ నియంతత్వ చర్యలపై త్వరలో అఖిలపక్ష సమావేశం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాశక్తి- పుంగనూరు

అధికార పార్టీ అహంకారానికి పరాకాష్టగా పుంగనూరు, అంగళ్ల సంఘటనలు రుజువు చేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ పేర్కొన్నారు. గతనెల 17వ తేదీ దేశాన్ని కాపాడండి, రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రారంభమైన బస్సుయాత్ర బుధవారం పుంగనూరుకు చేరుకుంది. ఈసందర్భంగా రామకష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పుంగనూరు అధికార పార్టీ జాగీర్ లాగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాల సభలు, సమావేశాలు జరుపుకునే హక్కును హరించడం సిగ్గుచేటు అన్నారు. అంగళ్ళు, పుంగనూరు సంఘటనలో 500 మందికి పైగా అమాయకులపై కేసులు పెట్టడం, 200 మందిని జైళ్ళల్లో మగ్గేలా చేయడం, వారి కుటుంబాలను అశాంతికి గురిచేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు ప్రభుత్వం త్వరలో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని ప్రజాస్వామ్యంలో సభలు, సమావేశాలు నిర్వహించుకొనే హక్కు అందరికీ సమానంగా ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వపు అహంకారం, కండకావరాన్ని నిరసిస్తూ త్వరలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి నిలదీయబోతున్నామని తెలిపారు. సిపిఐ ప్రతిపక్ష తెలుగుదేశంకు వత్తాసు అంటూ కొందరు మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిజెపి వారిని సైతం దాడి చేస్తే ఖండిస్తామని తెలిపారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జి.ఈశ్వరయ్య, జిల్లా సహాయకార్యదర్శి టి.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వీటి లక్ష్యసాధనకు కషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెలగపూడి సచివాలయం నుండి సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధన, జగనన్నకు చెబుదాం, స్కూల్ ఎడ్యుకేషన్, గడప గడపకు మన ప్రభుత్వం, స్పందన అర్జీల పరిష్కారం, బాల్యవివాహాల నిర్మూలన పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు నవరత్నాలు కార్యక్రమం ద్వారా పేదల జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు కషి చేస్తోందన్నారు. సిఎస్‌విసి అనంతరం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించి మంచి ఫలితాలు సాధించేలా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం పై ప్రజల్లో విస్తత అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 15 నుంచి వాలంటీర్లు ఇంటింటి ప్రచారంచేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గర్భవతులు బాలింతలు, కౌమార దశ బాలికల్లో రక్తహీనత తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే వైయస్సార్ సంపూర్ణ పోషణకిట్‌ను పొందిన వారే ఉపయోగించుకోనేలా ఆశ, ఏఎన్ఎంలు పనిచేయాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇక నుండి ప్రతివారంలో బుధ,శుక్రవారాలలో మండల స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు మొదలు మండల గ్రామస్థాయి అధికారుల వరకు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందిన అర్జీల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే స్పందించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలనన్నారు. డిఆర్‌ఓ రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఎం అండ్‌హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి, డిఐఓ డాక్టర్ రవి రాజు, డీఈఓ విజయేంద్రరావు, అధికారులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- యాదమరి: పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ బాబు అన్నారు. గురువారం కుక్కలపల్లి గ్రామసచివాలయం పరిధి, గ్రామాల్లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించారు. ప్రభుత్వపరంగా ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. సంక్షేమ పథకాలు అమలు క్షేత్రస్థాయిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు సంక్షేమ పథకాలను వారికి తెలియజేశారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి, రవీంద్ర, మాజీ జడ్పిటిసి మనోహర్, మనోహర్ రెడ్డి, తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, యాదమరి ఎస్సై సుమన్, హౌసింగ్ ఏఈ బాపిరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి వినతిపత్రాలు అందిస్తున్న గ్రామస్తులు

జాతీయ స్థాయిలో మదర్ థెరిసా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల పరిధిలోని మదర్‌థెరిసా సీబీఎస్‌ఈ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి కరాటే, కుస్తీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డీన్ మధుసూదన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూల్ జిల్లాలో ఎస్ఎల్ఎన్ గార్డెన్స్‌లో జరిగిన జాతీయస్థాయి కరాటి పోటీల్లో మదర్ సిబిఎస్ఈ పాఠశాలకు చెందిన రెండవ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థి,విద్యార్థినులు 36 మంది కరాటి కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో రెండు విభాగాల్లో 16 స్వర్ణ పతకాలు 18 రజిత పతకాలు 20 కాంస్య పతకాలు విద్యార్థులు గెలుపొందినట్లు తెలిపారు. ఈసందర్భంగా మదర్ థెరిసా విద్యాసంస్థల చైర్మన్ ఎం.రవీంద్ర బాబు విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులు జాతీయస్థాయిలో బహుమతులు గెలుపొందడం పట్ల పాఠశాల కరాటే మాస్టర్ డాక్టర్ సదాశివను అభినందించారు.

పంట సస్యరక్షణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- కార్వేటినగరం: పంట సస్యరక్షణలో దిగుబడికి దోహదం చేసే మిత్ర పురుగులు అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. గురువారం మండలంలోని డీఎం పురం ఆర్బీకే పరిధిలోని కేఎం పురం గ్రామసమీపంలో రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భ:గా ఖరీఫ్ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంటసాగులో శత్రు పురుగులు కన్నా మిత్ర పురుగులు అధికంగా ఉంటే ఎటువంటి సస్యరక్షణ చర్యలు అవసరం లేదని అన్నారు. లింగాకర్షక బుట్టలు, పసుపు జిగురు పళ్లాలు సమగ్ర పంట సస్యరక్షణ ప్లాట్‌లో ఉంచడం వల్ల కాండం తొలుచు రెక్కపురుగులు, ఆకుముడత రొక్కపురుగు, సుడిదోమ లాంటి శత్రు పురుగులు ఉద్రితిని గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అనంతరం రైతులకు సస్యరక్షణపై ప్రయోగాత్మకంగా అవగాహనలు కల్పించారు. ఏఈవాలు గాయత్రి, హేమాద్రి, ఆర్బీకే సిబ్బంది మునికష్ణ, కుసుమ, ప్రసన్న పాల్గొన్నారు.

సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

దాసర్లపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని బట్టందొడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్య నూతనబోరుతో పరిష్కారమైనట్లు స్థానిక ఎంపీటీసీ టి.గురుమూర్తి అన్నారు. ఆయన మాట్లాడుతూ దాసర్లపల్లి గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులకు తెలియజేయడంతో వెంటనే నూతనబోరుతో తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సహకారం అందించిన నాయకులకు ఎంపీటీసీ కతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్తమ హెచ్ఎంకు ఘనసన్మానం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మారెళ్ళ భాస్కర్‌ను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ చిన్నేపల్లి ప్రధానోపాధ్యాయులు మారెళ్ళ భాస్కర్ గురుదేవోభవ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మహమ్మద్ ఆలీ, ఇక్బాల్ బాషా, అంజాద్ బాషా, రషీద్ అహ్మద్, బావాజాన్, సర్పంచ్ అబ్దుల్ లతీఫ్, భవాని, సుల్తానా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- యాదమరి: మిషన్ ఇంద్రధనస్స విజయవంతం చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ రవి రాజు ఆదేశించారు. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిషన్ ఇంద్రధనస్సు ప్రత్యేక వాక్సినేషన్ కార్యక్రమం ఈనెల 11 నుండి 16వ తేదీ వరకు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. మిషన్ ఇంద్రధనస్సు ప్రత్యేక డ్రైవ్ మూడు నెలలు పాటు నిర్వహించి అందులో వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈనెలలో కూడా కంటినేషన్ డోస్ వేయాలని ఆదేశించారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి- యాదమరి: వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా కళ్ళజోళ్ళను యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పంపిణీ చేశారు. ప్రభుత్వం వైఎస్సార్ కంటివెలుగు కార్యాక్రమంలో భాగంగా రెండు నెలల క్రితం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 9 సచివాలయాల్లోని గ్రామాల్లో ఉన్న అవ్వతాతలకు కంటి పరీక్షలు నిర్వహించడం చెప్పారు. ఇందులో 180మందికి కంటి అద్దాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, దాసరపల్లి సచివాలయ పరిధిలో గురువారం డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ కళ్ళ అద్దాలనుఅందించారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

సోమల: మండలంలోని కూకటివారిపల్లి ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా గురువారం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అలాగే పెద్ద ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీకష్ణుడి ఆలయంలో శ్రీ కష్ణాష్టమి వేడుకలను ఆలయ నిర్వహకులు నిర్వహించారు. అన్నదానం చేశారు.

కార్వేటినగరంలో టీటీడీ అనుబంధంలో ఉన్న ప్రముఖ వేణుగోపాలస్వామి ఆలయంలో కష్ణాష్టమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

భజన మండలి స్థాయి పెరగాలి'

ప్రజాశక్తి- నగరి: సత్యసాయి భజన మండలిస్థాయి పెరగాలని శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మధుసూధన అన్నారు. గురువారం మండలంలోని తడుకుపేట, శ్రీ సాయి శివాలయంలో పూజలు, భజన నిర్వహించి 504 మంది భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. అనంతరం నిర్వహించిన సత్యసాయి భజన మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయిభజన మండల స్థాయినుంచి సమితి స్థాయికి ఎదగాలని స్వామిని ప్రార్థిస్తున్నాన అన్నారు. బాలవికాస్ తరగతులు నిర్వహించి భజన మండలికి పూర్వవైభవం తీసుకొని రావాలన్నారు. మొక్కలు నాటడంపై సభ్యులు శ్రద్ధచూపాలన్నారు. సాయిచేతన్, రమేష్, నవీన, తడుకుపేట కన్వీనర్, ఓ.వెంకటరమణ,నాగేశ్వర్, నెహ్రూబాబు, లవకుమార్, లీలారాం, బాల వికాస్ పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ ఆరోగ్యరథం' వైద్యసేవలు

ప్రజాశక్తి- కుప్పం: ఎన్టీఆర్ ఆరోగ్యరథం వైద్యసేవల్లో భాగంగా గురువారం పట్టణ పరిధిలోని దళవాయి కొత్తపల్లి ప్రాంతవాసులకు వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త పిఎస్ మునిరత్నం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రారంభించిన ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 150 మంది పాల్గొని వైద్యసేవలు పొందినట్లు ఆయన తెలిపారు. వీరందరికీ ట్రస్టు వైద్యులు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి సలహాలు సూచనలు ఇవ్వడంతోపాటు ఉచితంగా మందులను సైతం అందజేయడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు రాజ్‌కుమార్, గోపీనాథ్, మణి, గని, సత్యేంద్ర శేఖర్, సోమశేఖర్, పిఎస్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సాధనకు ఐక్యపోరాటాలు

రాష్ట్ర పెన్షనర్ల సంఘం పిలుపు

ప్రజాశక్తి-పలమనేరు: సమస్యల సాధన కోసం రాష్ట్ర, జిల్లా సంఘాల యూనిట్లు, సోదర సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్ల సంఘం పలమనేరు శాఖఅధ్యక్ష కార్యదర్శులు మనోహర్ రెడ్డి, వెంకటకష్ణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 11వ పిఆర్‌సిలో పెన్షనర్లు చాలా నష్టపోయారని, రాబోయే 12వ పిఆర్‌సిలో అయినా మంచి ఫలితాలు వచ్చేందుకు ప్రతిఒక్కరూ కలిసి సాధించే వరకు కషిచేయాలని కోరారు. పెన్షన్ విధివిధానాలపై అవగాహన తరగతులు, హెల్త్‌కార్డులు కొత్తవారు పొందేందుకు కషిచేస్తామన్నారు. సహాఅధ్యక్షులు గురుమూర్తి శెట్టి, రత్నారెడ్డీ, కోశాధికారి దవనమునిలు ప్రసంగించారు. అనంతరం పలమనేరు శాఖ నుంచి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రత్నారెడ్డి యూనిట్ సభ్యులు అభినందించారు. విజయకుమార్ రెడ్డి, జైపాల్, విజయ్‌కుమార్, మనోహర్, నాగభూషణం, గోవిందరాజులు, పాపయ్య పాల్గొన్నారు

ఎంఆర్‌పి ధరలకే ఎరువులు అమ్మాలి..

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు డివిజన్ పరిధిలోని ఎరువులు, పురుగు మందుల విత్తనాలు డీలర్లు ఎమ్మార్పీ ధరలకే రైతులకు అమ్మకాలు చేయాలని అలాగే వాటికి బిల్లులు కూడా ఇవ్వాలని ఏడి శివకుమార్ తెలిపారు. పుంగనూరు డివిజన్ పరిధిలోని 8 మండలాల పరిధిలో ఉన్న డీలర్ల సమావేశం గురువారం ఎస్ఎల్వీ మీటింగ్ హాలులో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీ మాట్లాడుతూ డీలర్లు అందరూ నాణ్యమైన అనుమతించబడిన కంపెనీల పురుగు మందులు, విత్తనాలు రైతులకు అమ్మాలని, అనుమతిలేని కంపెనీల పురుగు మందులు, విత్తనాలు కానీ అమ్మితే వారిపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎంఆర్‌పి ధరలకే ఎరువులు అమ్మాలని, ఎరువుల లభ్యత, వాటి ధరలను బోర్డ్‌లో ప్రదర్శించాలని, అమ్మిన వాటికి రైతులకు ఖచ్చితంగా బిల్లులు ఇవ్వాలని చెప్పారు. అదేవిధంగా సబ్సిడీ ఎరువులకు సంబంధించి రైతులకు వారి ఆధార్ కార్డ్‌తో ఆన్లైన్ బయోమెట్రిక్ పద్ధతి ద్వారానే పంపిణీ చేయాలని తెలియజేశారు. రైతుకు వారు సాగుచేసిన పంటల ఆధారంగా అవసరమయ్యే ఎరువులను మాత్రమే ఇవ్వాలని తెలిపారు. పుంగనూరు డివిజన్ పరిధిలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, రొంపిచర్ల, పులిచెర్ల, పెద్దపంజాని, గంగవరం మండలాలకు చెందిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లు పాల్గొన్నారు. చివరిగా డీలర్ల సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు జ్యోతమ్మ, సుధాకర్, హేమలత, రఖీభా, శ్రీనివాసులు, సుధారాణి, టెక్నికల్‌అధికారి ఫయాజ్ పాల్గొన్నారు.

కఠినచర్యలు తీసుకోవాలి : విహెచ్‌పి

తిరుపతి సిటి : సనాతర ధర్మంపై దుర్భాషలాడిన తమిళనాడు క్రీడా మంత్రి ఉదయనిధి పై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ మిలింద్ పరాండే అన్నారు. ఎపిలో మతమార్పిడుల నిషేధం విధించాలన్నారు. ఖర్గే, చిదంబరం కొడుకులు స్టాలిన్ వ్యాఖ్యలు సమర్ధించడం బాధాకరమన్నారు.

ఎన్‌బికెఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

కోట : మండలంలోని స్థానిక ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళ జాతి కంపెనీ ఫ్లోసర్వ్ (ఫ్లోటర్వె) నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో నలుగురు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 6.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి విజయకుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులు సుభాష్, ప్రసాద్, ప్రశాంత్, చేతన్ సాయి లను అభినందించారు.

జీవిత బీమా వారోత్సవాలు ముగింపు

పుత్తూరు టౌన్ : 67వజీవిత బీమా వారోత్సవాలు ఎల్ఐసి కార్యాలయంలో ముగిసాయి. సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభమైన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఏజెంట్లకు, ఉద్యోగులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముగింపు రోజు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీల్లో దీపిక, తేజశ్వి, గురుప్రియ సాధించారు. బ్రాంచి మేనేజర్ పి.భాను మాట్లాడుతూ ఎల్ఐసి దేశాభివృద్ధికి చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ ఎస్వి అజయ్‌బాబు పాల్గొన్నారు.

కరాటేలో చైతన్య విద్యార్థి ప్రతిభ

శ్రీకాళహస్తి : పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో(బ్రాంచ్ -1) 7వ తరగతి చదువుతున్న జస్వంత్ కరాటేలో ప్రతిభ చాటాడు. చెన్నయ్ లోని తంబ్రామ్‌లో జరిగిన ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో జస్వంత్ రెండో బహుమతిని సాధించారు. జస్వంత్ ను గురువారం ఏజీఎం సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ ప్రత్యేకంగా అభినందించారు.